క్లుప్తంగా

పదోన్నతి పత్రాలు అందజేత



పత్రాలు అందిస్తున్న ఎమ్మెల్యే కవ్వంపల్లి

ఇల్లంతకుంట: మండలంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఆయాలుగా పని చేస్తున్న ముగ్గురు అంగన్‌వాడీ టీచర్లుగా పదోన్నతి పొందగా.. ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ శుక్రవారం ఆర్డర్ కాపీలు అందజేశారు. ఇల్లంతకుంట సెంటర్–1కు గుర్రాల వందన, కందికట్కూర్ సెంటర్–2కు బాస నాగరాణి, ఒబులాపురం సెంటర్–1కు బెజ్జంకి శ్వేతను నియమించిన ఆర్డర్ కాపీలను సంబంధిత ఉద్యోగులకు అందించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవరెడ్డి, అంతగిరి వినయ్‌కుమార్, ముత్యం అమర్‌గౌడ్, మాజీ ఎంపీపీ అయిలయ్య, కేశవరెడ్డి, ఐరెడ్డి మహేందర్‌రెడ్డి, ఎండీ జమాల్ తదితరులు పాల్గొన్నారు.

బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా ఎదగాలి



బీసీ సాధికారిక కార్యాలయం ప్రారంభిస్తున్న నాయకులు

వేములవాడఅర్బన్: బీసీలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర కాపు సంఘం అధ్యక్షుడు, బీసీ సాధికారిత సంఘం గౌరవ అధ్యక్షుడు కొండ దేవయ్య అన్నారు. పట్టణంలోని మొదటి బైపాస్ రోడ్డులో ఉత్తర తెలంగాణ జిల్లాల కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. జిల్లా బీసీ సాధికారిత అధ్యక్షుడు పొలాస నరేందర్, మారం కుమార్, వెంకటేశ్వరరావు, బొప్ప దేవయ్య, కిరణ్, చలపతిరావు, అజయ్ తదితరులున్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి



బాపుసాయిపేటలో ప్రారంభిస్తున్న యాస్మిన్‌పాషా

కోనరావుపేట: మహిళలు అన్ని రంగాల్లో స్వయం సమృద్ధి సాధించాలని మాజీ ఎంపీటీసీ షేక్ యాస్మిన్ పాషా అన్నారు. బావుసాయిపేటలో మహిళ ఏర్పాటు చేసుకున్న లేడిస్ ఎంపోరియం బ్యాంగిల్ స్టోర్ దుకాణాన్ని శుక్రవారం ప్రారంభించారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్‌పాషా, నాయకులు బైరగోని నందుగౌడ్, ఎక్కల్‌దేవి శ్రీనివాస్, బైరగోని శ్రీనివాస్, సత్తయ్య, సురేంద్రబాబు, నవీన్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

రికార్డు స్థాయిలో ధాన్యం సేకరణ



మాట్లాడుతున్న రాజేశం

ముస్తాబాద్: పోతుగల్ సింగిల్‌విండో ఆధ్వర్యంలో వానాకాలం పంటల ధాన్యాన్ని రికార్డు స్థాయిలో రైతుల నుంచి సేకరించామని ఇన్‌చార్జి చైర్మన్ మెరుగు రాజేశం తెలిపారు. సింగిల్‌విండో కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. రైతులకు నాణ్యమైన సేవలందించేందుకు సింగిల్‌విండో పాలకవర్గం కృషి చేస్తుందన్నారు. చైర్మన్ తన్నీరు బాపురావు ఆధ్వర్యంలో సొసైటీ అభివృద్ధి పథంలో నడిచిందని అన్నారు. డైరెక్టర్ గన్నె నర్సింలు, సీఈవో కృష్ణ తదితరులున్నారు.

ఉచిత వైద్యశిబిరం



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న సిబ్బంది

ముస్తాబాద్: తుర్కపల్లిలో అశ్విని హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. రక్త, కంటి పరీక్షలను నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశామని ఎండీ డాక్టర్ అభినయ్ తెలిపారు. మాజీ సర్పంచ్ కాశోల్ల పద్మ, దుర్గప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రంలోని డే కేర్ కేంద్రంలో ఉంటున్న వృద్ధులకు మాజీ జెడ్పీటీసీ చీటీ లక్ష్మణ్‌రావు జన్మదినం సందర్భంగా శుక్రవారం పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు. కేక్ కట్ చేశారు. గుర్రాల రాజిరెడ్డి, సిరికొండ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



మీకు సెలవు.. మాకు నెలవు..

వేములవాడ: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతితో రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం సెలవు దినంగా ప్రకటించింది. దీంతో కార్యాలయాలు తెరచుకోలేదు. కాగా.. వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఓ చెట్టు కింద శునకాలు ఇలా సేదతీరుతూ కనిపించాయి.

వరండాలో చదువులు

వేములవాడ: చదువుపై ఆసక్తి ఉండాలే గానీ ఈచోటు.. ఆచోటు అని చూడరు. ఎక్కడైనా చదివేందుకు ఇష్టపడుతుంటారు. అంబేడ్కర్ లాంటి మేధావులు వీధి దీపాల కింద చదువుకొని ఉన్నత స్థానం అలంకరించారు. శుక్రవారం వేములవాడలో పలువురు మహిళలు, యువతులు గ్రంథాలయం మూసి ఉన్నా వరండాలో చదువుతూ సాక్షి కెమెరాకు కనిపించారు.





చిన్నారుల మానవత్వం

వేములవాడ: ఆడుకుంటున్న పిల్లలకు ఓ చిన్న కుక్కపిల్ల చనిపోయి కనిపించింది. అయ్యో పాపం అని చలించి ఆ కుక్కపిల్లను చెత్త వాహనంలో వేసి మానవత్వం చాటుకున్నారు. వేములవాడ మండల పరిషత్ ఆవరణలో ఓ చిన్న కుక్కపిల్ల మరణించింది. ఈ క్రమంలో అక్కడే పార్క్‌లో ఆడుకునేందుకు వచ్చిన చిన్నారులు వాకింగ్ ట్రాక్‌పై చనిపోయి కనిపించిన కుక్కపిల్లను ఎత్తుకొని సినారె కళామందిరం ముందున్న చెత్త వాహనంలో వేశారు. మున్సిపల్ డ్రైవర్ వెంకటేశ్, పలువురు వారిని అభినందించారు. మున్సిపల్ కార్మికులు కుక్కపిల్లను పట్టణ శివారులో ఖననం చేశారు.

మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటు



వేములవాడ రూరల్: కాంగ్రెస్ కార్యాలయంలో మన్మోహన్ చిత్రపటంపై పూలు చల్లుతున్న నాయకులు



బోయినపల్లి: నివాళి అర్పిస్తున్న నాయకులు



ఎల్లారెడ్డిపేటలో..

వేములవాడ: మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మన్మోహన్‌సింగ్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నాని, దేశాన్ని తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల నుంచి గట్టెక్కించిన మహా ఆర్థిక మేధావన్నారు. ఏఎంసీ చైర్మన్ రొండి రాజు, నాయకుడు చిలుక రమేశ్ ఉన్నారు.

వేములవాడరూరల్: మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివని వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు అన్నారు. వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటం వద్ద పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వకుళాభరణం శ్రీనివాస్, రంగు వెంకటేశ్‌గౌడ్, పాలకుర్తి పర్శరాములు, సోయినేని కరుణాకర్, వంగపల్లి మల్లేశం, జాగిరి సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేట: మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య అన్నారు. మండల కేంద్రంతోపాటు రాచర్లగొల్లపల్లిలో కాంగ్రెస్ నాయకులు మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. సద్ది లక్ష్మారెడ్డి, గుండాడి రాంరెడ్డి, గౌస్, లింగంగౌడ్, లక్ష్మారెడ్డి, నారాయణరెడ్డి, బాలయ్య, బుచ్చాగౌడ్, మల్లారెడ్డి, సాహెబ్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, గుడ్ల శ్రీను, చేపూరి రాజేశం, ఏలూరి రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్‌కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో నివాళి అర్పించారు. సింగిల్‌విండో చైర్మన్ జోగినిపల్లి వెంకట్రామారావు, ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేశ్ యాదవ్, సెస్ డైరెక్టర్ కొట్టెపెల్లి సుధాకర్, సంబ లక్ష్మీరాజం, పులి లక్ష్మిపతి, బీంరెడ్డి మహేశ్‌రెడ్డి, వీసీ వినోద్‌రెడ్డి, ఏనుగుల కనకయ్య, ఉయ్యాల శ్రీనివాస్, డబ్బు వెంకటరెడ్డి తదితరులున్నారు.

తంగళ్లపల్లి: మన్మోహన్‌సింగ్‌కు మండల కేంద్రంలో నివాళి అర్పించారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ జే టోని, ఏఎంసీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగంగౌడ్, పూర్మాని రాంలింగారెడ్డి, బైరినేని రాము, పెద్దూరి తిరుపతి, మునిగెల రాజు, చెన్నమనేని ప్రశాంత్, రాజేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

గంభీరావుపేట: కాంగ్రెస్ మండల నాయకులు నివాళి అర్పించారు. హమీద్, గంగి స్వామి, ప్రభాకర్, రాజశేఖర్, రాజనర్సు, భాస్కర్, గౌరీశంకర్, ప్రసాద్‌రావు, కుమార్, రాజనర్సింహారెడ్డి, చంద్రం తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మన్మోహన్‌సింగ్ లేని లోటు పూడ్చలేనిదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యెల్ల బాల్‌రెడ్డి అన్నారు. ముస్తాబాద్‌లోని రాజీవ్ చౌక్‌లో నివాళి అర్పించారు. గజ్జెల రాజు, తిరుపతి, కొండల్‌రెడ్డి, బాల్‌రెడ్డి, నరేశ్, రమణారెడ్డి, కొండయ్య, కొంరయ్య, నరేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చందుర్తి: చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో నివాళి అర్పించారు. రుద్రంగి మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు బొజ్జ మల్లేశం, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు నాగం కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి గొట్టే ప్రభాకర్, నాయకులు కాసారపు శ్రీనివాస్‌రెడ్డి, మ్యాకల గణేశ్, వెల్పుల దేవస్వామి, సంటి ప్రసాద్, పులి సత్తయ్య, బొల్లుపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



కోనరావుపేట: బావుసాయిపేట గ్రామ శ్మశాన వాటిక కూలీలకు ఆవాసంగా మారింది. శ్మశాన వాటిక పక్కనున్న మూల వాగులో చెక్‌డ్యామ్ పనులు జరుగుతున్నాయి. ఇతర రాష్ట్రాలకు చెందిన కూలీలు కొన్ని రోజులుగా ఇక్కడే పని చేస్తున్నారు. వారికి అక్కడ ఉండడానికి నివాసం దొరకక శ్మశాన వాటికనే ఆవాసంగా మార్చుకున్నారు. అందులో వంట చేసుకుంటూ అందులోనే పడుకుంటున్నారు. గ్రామంలో ఎవరైనా మృతిచెందితే మూల వాగులో లేదా తమ వ్యవసాయ క్షేత్రాల వద్దే దహన సంస్కారాలు నిర్వహించుకుంటున్నారు.

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటినుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9440243048, 9705346626

సమస్యలు పరిష్కరించాలని సమ్మె



తంగళ్లపల్లి ఎంపీడీవో కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న జీపీ కార్మికులు

తంగళ్లపల్లి: తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్మికుల జేఏసీ తంగళ్లపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో జీపీ కార్మికులు రెండు రోజుల టోకెన్ సమ్మెకు దిగారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో సమ్మె శిబిరంలో నినాదాలు చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతికి సంతాపం తెలిపి నివాళి అర్పించారు.

ఇల్లంతకుంట: ఇల్లంతకుంట గ్రామ పంచాయతీ కార్మికులు ఎంపీడీవో కార్యాలయం ముందు టోకెన్ సమ్మె ప్రారంభించారు. వరుకోలు మల్లయ్య, బిగుళ్ల అశోక్, చాతర్ల బాబు, నాగయ్య, లక్ష్మి, స్వప్న, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు మల్లారపు అరుణ్‌కుమార్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం ఎదుట పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు లద్దూరి నర్సయ్య ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. న్యాత నర్సయ్య, గుర్రపు సురేశ్, నగేశ్, శ్రీనివాస్, రమేశ్, నర్సవ్వ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

బోయినపల్లి: పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈనెల 28న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ మండల కన్వీనర్ గురజాల శ్రీధర్ కోరారు. మండల కేంద్రంలో జీపీ కార్మికులతో కలిసి మాట్లాడారు. అక్కెనపెల్లి లక్ష్మణ్, కత్తెరపాక నరేశ్, కొండవేని నాగరాజు తదితరులున్నారు.

చందుర్తి: మన్మోహన్‌సింగ్ మరణం దేశానికి తీరని లోటని పంచాయతీ కార్మికుల సంఘం జిల్లా అధ్యక్షుడు మల్యాల నర్సయ్య అన్నారు. టోకెన్ సమ్మెలో భాగంగా చందుర్తి బస్టాండ్ ప్రాంతంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. గంధం ప్రదీప్, మామిడి నరేశ్, కిరణ్, శ్రావణ్, బాబు, గంగజల, సుంకపాక వజ్రవ్వ, బింగి లక్ష్మి, తిక్కల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబాద్: మన్మోహన్‌సింగ్ సేవలు మరువలేనివని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కొడం రమణ అన్నారు. ముస్తాబాద్‌లో మన్మోహన్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. మండల అధ్యక్షుడు భిక్షపతి, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

నియామకం



కందికట్కూర్‌లో పాల్గొన్న బీజేపీ నాయకులు

ఇల్లంతకుంట: కందికట్కూర్, నర్సక్కపేట గ్రామాల్లో బీజేపీ బూత్ కమిటీ అధ్యక్షుల ఎన్నిక కార్యక్రమం ఎన్నికల అధికారి గుజ్జ శ్రీనివాస్ అధ్యక్షతన శుక్రవారం జరిగింది. కందికట్కూర్ గ్రామంలో చదివాల శ్రీధర్, తుమ్మనపల్లి కమలాకర్‌రావు, రాచకొండ రాకేశ్, తాళ్లపల్లి కిషన్, గోపాల్, నర్సక్కపేటలో దూది సుధీర్‌కుమార్ ఎన్నికైనట్టు శ్రీనివాస్ తెలిపారు. దేశెట్టి శ్రీనివాస్, సదువాల రవి, భూమళ్ళ అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేములవాడ సమాచారం



వేములవాడ రాజన్న సన్నిధిలో శుక్రవారం భక్తుల సందడి కొనసాగింది. సాయంత్రం 4 గంటల వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	01	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	05	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	03	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	02	1,008
నందీశ్వర నాన్‌ఏసీ	10	560
నందీశ్వర సూట్స్	01	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	09	448
పార్వతీపురం స్పెషల్	04	672
పార్వతీపురం సాధారణ	08	336

– వేములవాడ

మైనర్లకు వాహనాలిస్తే పెద్దలపై కేసులు



మాట్లాడుతున్న సీఐ మొగిలి

ఇల్లంతకుంట: సోమరంపేట గ్రామంలో శుక్రవారం రాత్రి మీకోసం పోలీసులు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా రూరల్ సీఐ మొగిలి మాట్లాడుతూ.. మైనర్లకు వాహనాలివ్వొద్దని, ఇచ్చిన పెద్దలపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఇల్లంతకుంట ఎస్సై శ్రీకాంత్‌గౌడ్, గ్రామ పోలీస్ అధికారి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

సిరిసిల్లక్రైం: సమాజంలో శాంతిభద్రతలను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని సిరిసిల్ల టౌన్ సీఐ కృష్ణ అన్నారు. అంబేడ్కర్‌నగర్‌లో మీకోసం కార్యక్రమాన్ని నిర్వహించారు.

బద్దం ఎల్లారెడ్డికి నివాళి



బద్దం ఎల్లారెడ్డి దంపతుల స్తూపాల వద్ద నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

ఇల్లంతకుంట: బద్దం ఎల్లారెడ్డి వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం ఘనంగా నివాళి అర్పించారు. గాలిపెల్లి గ్రామంలోని ఎల్లారెడ్డి దంపతులు స్తూపాల వద్ద నివాళి అర్పించారు. రామ్‌రెడ్డి, లక్ష్మారెడ్డి, హరికృష్ణారెడ్డి, మాధవరెడ్డి, కనకరెడ్డి, వెంకన్న పాల్గొన్నారు.

పరామర్శ



అంజాగౌడ్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న నాయకులు

ఎల్లారెడ్డిపేట: నారాయణపూర్ మాజీ సర్పంచ్ లింగాల అంజాగౌడ్ సతీమణి వరలక్ష్మి అనారోగ్యంతో మరణించగా.. బాధిత కుటుంబ సభ్యులను సింగిల్‌విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి శుక్రవారం పరామర్శించారు. వంగల మోహన్‌రెడ్డి అనే రైతు అనారోగ్యంతో మృతిచెందగా.. వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. సింగిల్‌విండో డైరెక్టర్ గోగూరి ప్రభాకర్‌రెడ్డి, నాయకులు నిమ్మ బుచ్చిరెడ్డి, నిమ్మ మహేందర్‌రెడ్డి, మహేందర్ తదితరులున్నారు.

వేములవాడఅర్బన్: నాంపల్లికి చెందిన చిలివేరి లచ్చవ్వ ఇటీవల మృతిచెందగా.. వారి కుటుంబాన్ని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు ఏనుగు మనోహర్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు.

హైడోస్ ఇంజక్షన్‌తో ఆరోగ్యం విషమం

ఎల్లారెడ్డిపేట: గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ పంచాయతీ పరిధిలోని తుర్కాశీపల్లికి చెందిన షేక్ కాశింబీకి జ్వరం వచ్చింది. ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్‌లో ఓ ఆర్‌ఎంపీ వద్ద చికిత్స పొందింది. అయినా తగ్గకపోగా పరిస్థితి విషమించింది. దీంతో వెంటనే మండల కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. ప్రస్తుతం పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది.

సభ్యత్వం లేని వ్యక్తిని నియమించొద్దు

గంభీరావుపేట: గంభీరావుపేట స్వర్ణకార సంఘంలో సభ్యత్వం లేని వ్యక్తిని కోఆపరేటివ్ బ్యాంక్‌లో గోల్డ్ అప్రైజర్‌గా నియమించుకున్నారని, ఈ నియామకం సమంజసం కాదని గంభీరావుపేట స్వర్ణకార సంఘం నాయకులు అన్నారు. బ్యాంకు అధికారులకు ఫిర్యాదు చేశారు.

మహిళా రైతుపై దాడి



గాయపడ్డ అనూష

కోనరావుపేట: నిజామాబాద్ గ్రామానికి చెందిన మహిళా రైతు తన పొలంలో వరి నాట్లు వేస్తుండగా.. అదే గ్రామానికి చెందిన ఇద్దరు దాడి చేశారు. బాధితురాలి కథనం ప్రకారం.. నిజామాబాద్‌కు చెందిన నోముల అనూషకు గ్రామ శివారులోని 188ఈ/1 సర్వే నంబర్‌లో 10 గుంటల భూమి ఉంది. ఈ పొలంలో శుక్రవారం ఉదయం ఓ కూలీని తీసుకొని నాట్లు వేసేందుకు వెళ్లగా.. అదే గ్రామానికి చెందిన నోముల భాగ్యలక్ష్మి, ఆమె కుమారుడు నోముల రవితేజ కలిసి ఈ పొలం మాదేనంటూ దాడి చేశారు. బురదలో తొక్కే ప్రయత్నం చేసి పుస్తెల తాడు తెంపారు. 100కు కాల్ చేద్దామని ఫోన్ తీయగా.. లాక్కొని బురదలో వేశారు. తన వస్త్రాలను చింపి దాడి చేశారని కోనరావుపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రైతుకు గాయాలు

ఎల్లారెడ్డిపేట: మండల కేంద్రానికి చెందిన యమగొండ కిష్టారెడ్డి అనే రైతు పొలం పనులు చేస్తుండగా.. శుక్రవారం ప్రమాదవశాత్తు ఒడ్డుపై నుంచి జారి పడడంతో తీవ్ర గాయాలపాలయ్యాడు. మోకాలికి గాయం కావడంతో స్థానిక ఆస్పత్రికి తరలించారు. వైద్యులు శస్త్ర చికిత్స చేశారు. ఆస్పత్రిలో నాయకులు మురళి, ప్రభాకర్‌రెడ్డి, బాల్‌రెడ్డి పరామర్శించారు.

సమస్యలు పరిష్కరించాలి



వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గంభీరావుపేట: కొత్తపల్లిలోని రవీంద్ర గ్రంథాలయంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని స్థానికులు శుక్రవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు వినతిపత్రం అందించారు. నాయకులు హమీద్, గోపాల్‌రెడ్డి, రాజనర్సింహారెడ్డి, అజాం తదితరులున్నారు.